# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 28 జూన్, 2024 | పేజీలు : 04


## సి.ఎం.ఆర్. లక్ష్యం సకాలంలో పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** సీఎంఆర్ లక్ష్యం ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో పౌర సరఫరాల శాఖ అధికారులతో కలెక్టర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లులకు రోజు వారీ లక్ష్యాలు నిర్ణయించి, వాటిపై సమీక్షించి సకాలం లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ రైస్ మిల్స్ లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయెూ గుర్తించాలని, నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. మిల్లర్లు సీఎంఆర్ ఎందుకు ఇవ్వడం లేదో తెలుసుకోవాలని, సరైన ప్రణాళిక రూపొందించి సకాలం లో లక్ష్యం చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్,సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం పంటల సాగు జరిగేలా చర్యలు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ప్రణాళిక ప్రకారం పంటల సాగు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రైతు రుణ మాఫీ సన్నద్ధత పై బ్యాంకర్లతో రివ్యూ నిర్వహించారు. వ్యవసాయ విస్తీర్ణం, పంటల సాగు, ముఖ్యమైన పంటలు, వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న సహకారం, ఎరువులు, విత్తనాల లభ్యత, పంటలకు నీటి లభ్యత, రైతు భరోసా, రైతు భీమా, మెకానైజేషన్, రైతు వేదికలు, రైతు నేస్తం వంటి వివిధ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ఖరీఫ్ పంట సాగు సజావుగా నిర్వహించేందుకు రైతులకు సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. క్రాప్ బుకింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. పత్తి విత్తనాలు ఎక్కడ బ్లాక్ మార్కెట్ కాకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన ఎరువులు, యూరియా అందుబాటులో ఉండాలని ఎక్కడ బ్లాక్ మార్కెట్ కావద్దని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల అవసరాల మేరకు ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ పరిశీలించాలని, ఎక్కడ కొరత రావద్దని కలెక్టర్ అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ పరిధిలో కూరగాయల సాగు, ఆయిల్ పామ్ సాగు, పండ్ల తోటల పెంపకం మొదలగు లక్షల సాధనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలు , వ్యవసాయ నిపుణులతో రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు మంచి పంట దిగుబడి వచ్చే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు ఎప్పటికప్పుడు అ లహాలు సూచనలు అందజేయాలని అన్నారు. రైతు బీమా పథకం కింద నమోదైన రైతులు మరణిస్తే నిర్ణీత కాలంలో వారి కుటుంబానికి రైతు బీమా సహాయం అందేలా చూడాలని అన్నారు. రైతు భరోసా పథకం అమలు సంబంధించి ప్రభుత్వం రైతుల అభిప్రాయాలను సేకరిస్తుందని, క్షేత్ర స్థాయిలో రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్,ఎల్.డి.ఎం. మల్లికార్జున్ సంబంధిత వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.



## పురపాలక సంఘ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

### కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం/నస్పూర్ :** నస్పూర్ పురపాలక సంఘ అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమీషనర్ చిట్యాల సతీష్, మున్సిపల్ చైర్పర్సన్ సురిమిళ్ళ వేణుతో కలిసి కార్యాలయంలోని వివిధ విభాగాలతో పాటు ప్రజాపాలన సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వార్డులలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటిని అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, వీధి దీపాల నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చూడాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలలో పూడిక లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా డ్రైడే కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్దిదారులకు పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రజాపాలన సేవా కేంద్రానికి వచ్చే దరఖాస్తుదారుల సందేహాలు నివృత్తి చేయాలని తెలిపారు. డంపింగ్ యార్డును సందర్శించి ప్రతిరోజు మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని నర్సరీని సందర్శించి మొక్కలు నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ పరిసరాలు, ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించిన: కలెక్టర్



**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** జగిత్యాల లో ఆర్అండ్‌బి ఆద్వర్యంలో ఉన్న డిస్ట్రిక్ ఆఫీసర్ క్వార్టర్స్‌ను, కలెక్టరేట్ పరిసరాలను, ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం ఒకేసారి ఎంతమంది ఉండవచ్చని, ఎన్ని రూమ్స్ ఉన్నాయని, ఎంత స్థలంలో ఇది నిర్మించడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే బయట నుండి ఎవరూ రావడానికి వీలు లేకుండా ప్రహారీ గోడను నిర్మించాలని, సిసి రోడ్డు అవసరమైతే మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సముదాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టరేట్‌లో కారు, ఇతర వాహనాలను నిలుపుటకు పార్కింగ్ స్థలంలో షెడ్ ఏర్పాటు చేసే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టరేట్ ఏవోకు సూచించారు. ఎండకు గానీ, వర్షానికి గానీ వాహనాలు తడిసి పాడవకుండా ఉండటానికి నాణ్యమైన షెడ్లను నిర్మించాలని, సోలార్ సిస్టమ్‌ను ఏరాపటు చేసే విధంగా ప్రణాళికలు రుపొందించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.వో. హన్మంత రావు, రోడ్లు భవనాల శాఖ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల్లో ఫుల్... వైన్ షాపులో నిల్..?

**ప్రజాపక్షం/ఎండపల్లి :** ఎండపల్లి మండల వ్యాప్తంగా వైన షాపులలో నిర్వాహకులు బీర్ల కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని పలువురు మందుబాబులు వాపోతున్నారు. మండలంలో వైన్ షాపులలో పేరు పొందిన బీర్లు మద్యాహ్నం వరకే మొత్తం అమ్ముడుపోతున్నాయని చెప్పడం, బెల్ట్ షాపుల్లో మాత్రం విచ్చల విడిగా లభించడం గమనర్హం. ఇక పేరు పొందిన బీర్ల పరిస్థితి చెప్పక్కర్లేదు. లిక్కర్ గోదాం నుండి వైన్ షాపులకు వచ్చిన బీర్లను కొందరు వైన్స్ నిర్వాహకులు కమిషన్లకు కక్కుర్తి పడి బెల్ట్ షాపులకు చేరవేస్తున్నారని పలువురు మందుబాబులు బహిరంగగానే చర్చించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక రకంగా మద్యం ప్రియులకు కష్టకాలం వచ్చిందనే చెప్పాలి. మండుతున్న ఎండల్లో కాసేపు విరామం కోసం బీరు తాగుదామని వైన్ షాపులోకి వెళ్తే గుర్తింపు పొందిన బీర్లు



మాత్రం లేవని, కరాఖండిగా చెబుతున్నారు. కానీ బెల్ట్ షాపుల్లో మాత్రం విచ్చలవిడిగా కావల్సినన్ని బీర్లు ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటున్నాయి. ఒక వైపు డిమాండ్ ఉన్న సప్లై తగ్గిందని వచ్చిన సరుకులు మద్యాహ్నం కల్లా అమ్ముడు పోతున్నాయని వైన్ షాపుల నిర్వాహకులు చెబుతున్నా, వైన్ షాపుల్లో దొరకకుండా బెల్ట్ షాపుల్లోకి ఎలా వెళ్తున్నాయనేది పలు అనుమానాలు తావిస్తున్నాయి. ఈ తతంగమంతా అబ్కారీ శాఖ అధికారులకు తెలిసే జరుగుతుందా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. కొన్ని చోట్ల ఒక్కోబీరు 30 నుండి 50 రూ.లు చొప్పున అధిక ధరలకు నిర్వాహకులు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ సంబంధిత అధికారులు స్పందించి వైన్ షాపులపై నిరంతరం తనిఖీలు నిర్వహించాలని పేరు పొందిన బీర్లు అందుబాటులో ఉండేలా చూడాలని కోరుతున్నారు. బీర్ల కొరతపై సంబంధిత అబ్కారీ శాఖ అధికారులు స్పందించి, పలు వైన్స్ షాపులను తనిఖీ చేయాలని, తక్షణమే కృత్రిమ కొరత సృష్టిస్తున్న వైన్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం గొల్లపల్లి :** గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో లీడ్ ఇండియా ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లీడ్ ఇండియా రాష్ట్ర సమన్వయ కర్త తాడూరి శ్రీనివాస్ చారి హజరై మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఉజ్వల భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల దుష్ప్రభావం గురించి గోడ పత్రికలను ఆవిష్కరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని, చదువుపై దృష్టి ఉంచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, లీడ్ ఇండియా రాష్ట్ర సమన్వయకర్త తాడూరి శ్రీనివాస్ చారి, వైస్ ప్రిన్సిపాల్ కొంత నగేష్, మండల సమన్వయ కర్త తిరుపతి రావు, ఉపాధ్యాయులు అరుణ్, కిరణ్, రాజశేఖర్, అభిషేక్, రాజేశ్వరీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసిలకు గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించాలి



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ఎంపిటిసిలకు గత డిసెంబర్ మాసం నుండి ఇప్పటివరకు ఏడు నెలల గౌరవ వేతనం ప్రభుత్వం చెల్లించలేదని, ఎంపిటిసిల పదవీ కాలం వచ్చే నెల 3వ తేదినా ముగుస్తున్నందున, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి స్పందించి ఎంపిటిసిలకు రావాల్సిన గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించాలని ఇబ్రహీంపట్నం ఎంపిపి జాజాల భీమేశ్వరీ జగన్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిపి చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎంపిపి మాట్లాడారు. వెంటనే ఎంపిటిసిలకు రావాల్సిన గౌరవ వేతనాన్ని విడుదల చేయాలని పేర్కొన్నారు.

## జూలై 1 నుండి కొత్త న్యాయ చట్టాలు అమలు

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం రుపొందించిన కొత్త నేర న్యాయ చట్టాలు జూలై 1 నుండి అమలులోకి రానున్నాయి. స్వాతంత్ర్యం తరువాత అమలులోకి వచ్చిన (ఇండియన్ పీనల్ కోడ్) ఐపిసి సెక్షన్ ఇక లేకుండా పోతుంది. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పాత నేర చట్టాలను మార్చి కొత్త వాటిని అమలులోకి తేవాలని భావించింది. ఐపిసి స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష, సంహిత, భారతీయ సాక్ష్య అధినయం జూలై 1 నుండి అమలులోకి రానున్నాయి. దీంతో బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా కంప్లయింట్ చేయవచ్చని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. జీరో ఎఫ్ఐఆర్ ప్రకరం ఏ వ్యక్తి అయినా పిఎస్ పరిధితో సంబంధం లేకుండా ఏ పోలీస్ స్టేషన్‌లోనైనా పిర్యాదు చేయవచ్చని, ఈ నేర న్యాయ చట్టాల్లో పొందుపర్చినట్లు తెలుస్తుంది. ఈ కొత్త చట్టాల్లో మహిళలు, చిన్నారులపై నేరాల దర్యాప్తు 2 నెలల్లో పూర్తి చేయాలనే విధానం అమల్లోకి తీసుకువచ్చారని న్యాయ కోవిధులు, పోలీస్ అధికారులు పేర్కొంటున్నారు.

## వర్షం కోసం కప్పతల్లి ఆటలు

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ గురువారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కప్పతల్లి ఆడారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కప్పతల్లి ఆట నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరువాక ప్రారంభించి పంట చేలల్లో విత్తనాలు విత్తుకొని రైతన్నలు వర్షం కోసం ఎదురుచూస్తున్నరని, జిల్లాలో గత కొద్ది రోజులుగా వర్షాలు కురవకపోవడంతో రైతులంతా ఆందోళన చెందుతున్నారన్నారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ కప్పతల్లి ఆట ఆడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్ర



మంలో ఆసిఫాబాద్ జిల్లా అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కవ్వాల మహేందర్, ఉపాధ్యక్షులు కొండ తిరుపతి, నరేష్, నరేందర్, రాజు, సురేష్, ప్రణయ్, రమేష్, సంతోష్, సునీల్, ఆనంద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ప్రీ స్కూల్ శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం/ధర్మపురి :** పిల్లల సమగ్ర అభివృద్ధితో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు నేర్చుకునే ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరిస్థితులపై టీచర్లకు రివైజుకు ప్రీస్కూల్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ధర్మపురితో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి అంగన్వాడీ టీచర్లకు స్థానిక గిరిజన వసతి గృహంలో గురువారం నుండి మూడు రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణీ కాంతా కుమారీ, డిడబ్ల్యు వాణిశ్రీ లు హజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే విద్యాబోధనతో పాటు వారు తీసుకునే పౌష్టికాహారం, పిల్లల ఎదుగుదల స్కూలు వాతావ



రణం గురించి వివరించారు. అనంతరం పిల్లలకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కుసుమ, అండాలు, శైలజ, లత, నీలిమ, మాస్టర్ ఫైనాన్స్ పవిత్ర, రాధిక, సుధా, ఉమా, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ మధు, బ్లాక్ కోఆర్డినేటర్ ప్రణీత తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలపై నిలబడి కొట్లాడాలి

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందించిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో అందుకు విరుద్దంగా పరిపాలన నడుస్తుందని ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సరోజన అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఎంపిటిసిలకు మండల గ్రామ స్థాయి అధికారులకు వివిధ స్థాయిల ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే సంజయ్, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుల




చేతుల మీదుగా సన్మానం చేసి, మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగేష్, నాయకులు మల్లయ్య, శ్రీనివాస్, ఆదిరెడ్డి, ఎంపిడివో రాజేందర్ రెడ్డి, ఎంపివో జగదీష్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా చర్యలు



**ప్రజాపక్షం/ఇచ్చోడ:** సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక వైద్యాధికారి ఆకుదారి సాగర్ అన్నా రు. మండల కేంద్రమైన ఇచ్చోడలోని సుభాశ్ నగర్ కాలనీలో గురు వారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా గ్రామాల వారీగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. మన చుట్టు ఉన్న పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ సూచించా రు. అనంతరం బీపీ, డయాబెటిక్ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి మందు బిళ్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాశ్, ఏఎన్ఎం విజయ, ఆశ వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బావిలో దూకి వివాహిత ఆత్మహత్య




**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం ఆర్పపెల్లి గ్రామంలో కుటుంబ కలహాలతో వివాహిత కూతురుతో కలిసి బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఆర్పపల్లికి చెందిన బొండ్ల మౌనికను భర్త సురేష్ కుటుంబ సభ్యులు అదనపు కట్నం తేవాలని రోజు మానసికంగా, శారీరకంగా వేధించడంతో, వారి వేధింపులు భరించలేక తన కూతురు సాహితి తో సహా గురువారం రోజున బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు అత్తింటివారిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడు మండలం పరిషత్ సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** జిల్లా కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఈనెల 28న ఆసిఫాబాద్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి గౌరవ సభ్యులు, మండల అధికారులు తమ నివేదికలతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

## వ్యక్తి ప్రాణం కాపాడిన నిర్మల్ పోలీసులు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** ఆత్మహత్యా ప్రయత్నానికి పాల్పడిన వ్యక్తి ప్రాణాలను కాపాడిన ఘటన గురువారం నిర్మల్ పట్టణం లో జరిగింది.వివరాల ప్రకారం మహాలక్ష్మి వాడలోని మంగమ్మ అనే మహిళ ఇంట్లో తన అక్క కొడుకు రాజ్ కుమార్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా ఆమె 100 నెంబర్,పోలీసులకు సమాచారం ఇవ్వగానే స్పందించిన పోలీసులు

# నానో ఎరువుల వాడకంతో అధిక లాభాలు

## ఎడిఎ మనోహర్




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్‌రూరల్ :** రైతులు నానో ఎరువులు వాడకం వల్ల అధిక లాభాలు పొందవచ్చని ఎడిఎ మనోహర్ అన్నారు. గురువారం కాగజ్‌నగర్ పిఎసిఎస్ కార్యాలయంలో రైతులకు నానో ఎరువుల వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎడిఎ మనోహర్,పిఎసిఎస్ చైర్మన్ ఉమామేశ్వర్ హాజరై రైతులకు అవగాహన కల్పించారు. ఎఎఫ్ఎఫ్‌సిఒ నానో ఎరువులతో మెరుగ్గా పంటలు పెరుగుతాయని తెలిపారు. పర్యావరణానికి అనుకూలంగా ఉంటుందని, నానో యూరియా అన్ని పంటలకు అనుకూలమని, సురక్షితమైందన్నారు. నానో యూరియా నిల్వ చేసుకోవడానికి, రవాణానికి సులభమని తెలిపారు. రైతులు ఎరువుల వాడకం తగ్గించాలని కోరారు. ఎఫ్ఎఫ్‌సిఒ మేనేజర్ బాలవికాస్ మాట్లాడుతూ ఇక నుండి కేంద్ర ప్రభుత్వం ప్రతీ సొసైటికి మంచి నానో యూరియా, డిఎపి రైతులకు పంపిణి చేస్తుందని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయాధికారి జి. రామకృష్ణ మాట్లాడుతూ రైతులు అవసరమైన నానోయూరియా (బాటిల్) బస్తా యూరియాకి సమానమని, ప్రతీరైతునానో యూరియా వాడి మంచి దిగుబడి పొందాలన్నారు. నానో ఎరువుల వాడకం వల్ల భూసారం దెబ్బతినకుండా ఉంటుందని, చెట్టు ఎదుగుదలకి నత్రజని తప్పకుండా అవసమని కాబట్టి చెట్టుపైన స్ప్రే చేయడం వలన వేరు వ్యవస్థ, చెట్టు కాండం తొందరగా ఎదురుగుతుందన్నారు. రానున్న రోజుల్లో నానో యూరియా వాడకం బాగా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒలు సృజన, రోహిణి, శైలేష్,పిఎసి డైరెక్టర్ రాములు, సిఇఒ సతీష్, ముక్తార్, రైతులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఒకరు మృతి

**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన భూషణవేన లక్ష్మణ్ గౌడ్ (45) సంవత్సరాల గల వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యానికి గురైన లక్ష్మణ్ గౌడ్ ను హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేపిస్తున్నారు. ఇదే క్రమంలో అతని ఆరోగ్యం క్షీణించి బుధవారం అర్ధరాత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా పారుపల్లి గ్రామంలో నిర్వహించిన అంతక్రియల్లో వివిధ పార్టీల నాయకులు పాల్గొని మృతుడికి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ మంచికి మారుపేరుగా ఉన్న లక్ష్మణ్ గౌడ్ మృతి చాలా బాధాకరమని వారు పేర్కొన్నారు.మృతుడికి భార్య మానస,ఒక కుమారుడు ఉన్నారు.

## ట్రై అందిస్తున్న హక్కులు, అధికారాలపై అవగాహన




**ప్రజాపక్షం/నస్పూర్ :** టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రై) టెలికాం రంగం వారు వినియోగదారులకు వారి హక్కులు, అధికారాలు, జాగ్రత్తలపై గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, టెలికాం వినియోగదారులు, సర్వీస్ ప్రొవైడర్ల ప్రతినిధులు, ఫోరమ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటిఎస్ కె.వి. సురేశ్ బాబు, జాయింట్ అడ్వైజర్ మాట్లాడుతూ టెలికాం రంగం క్రమమైన వృద్ధి అదే సమయంలో వినియోగదారుల ప్రయోజనాలను సురక్షితంగా కాపాడటంలో ట్రై పాత్రను వివరించారు. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాను ట్రై ఆర్ఒ హైదరాబాద్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం కొరకు తమ సంస్థను ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడం ద్వారా విద్యార్థులు తమ లక్ష్యాలను సాధిస్తూ, పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో డిజిఎం పర్సనల్ పి. అరవింద రావు, డిజిఎం ఐఇడి చిరంజీవులు, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ ఎం. వెంకటపతి, సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ అధ్యాపకులు మూర్తి, రవీందర్ విద్యార్థులు, తెలం గాణ సర్కిల్లోని కాగ్ సభ్యులు, అన్ని టెలికాం సర్వీస్ ప్రొవైడర్ల ప్రతినిధులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## మేడిపల్లి సత్యంకు పరామర్శ

**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను గురువారం చొప్పదండి మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్‌లోని పంచశీల కాలనీలో ఆయన నివాసంలో కలిసి రూపాదేవి అకాల మరణం పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, బిసి సంఘం మండల అధ్యక్షుడు ఆకుల సురేష్, చాకుంట మాజీ సర్పంచ్ పెద్ది శంకర్, సత్తు శ్రీను, భూపాలపట్నం మాజీ సర్పంచ్ తోడేటి డేవిడ్, నాయకులున్నారు.

## కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి



పెండింగ్‌లో వున్న విడిఎ డబ్బులు విడుదల చేయాలని సి.ఐ.టి.యు డిమాండ్

**ప్రజాపక్షం/ముధోల్ :** బాసర ట్రిబుల్ ఐటీ కార్మికులకు జీ.ఓ నంబర్ 60 ప్రకారము హౌస్ కీపింగ్ వర్కర్స్‌కు కనీస వేతానాలు చెల్లించాలని,సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి,డైరెక్టర్ కు విన్నతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లు,కార్మికులకు ప్రభుత్వము విడుదల చేసిన జి.ఓ60 ప్రకారం జీతాలు చెల్లించకుండా మోసం చేస్తున్నారు.జి.ఓ 60 ప్రకారం 16,600 వేతనం ఇవ్వాల్సి ఉండగా తక్కువ వేతనాలు ఇచ్చి మోసం చేస్తున్నారు.జీ.ఓ నంబరు 71 ప్రకారం వేతనాలుయ చెల్లిస్తున్నామని చెబుతున్నటువంటి కాంట్రాక్టర్లు పెరిగిన వి.డి.ఏ ను డబ్బులు అమలు చేయడం లేదు.కాంట్రాక్టర్లు ట్రిబుల్ ఐటీ లో కాంట్రాక్ట్ తీసుకొని 2 సంవత్సరాలు దాటిన నేటికీ ఐడెంటి కార్డు ఇవ్వలేదు,యూనిఫామ్స్ ఇవ్వలేదు,పిఎఫ్ రసీదులు ఇవ్వడం లేదు,ఈఎస్ఐ కి ఫోన్ నెంబర్లు లింక్ చేయడం లేదు.కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు.కాంట్రాక్టర్లు తక్కువ వేతనాలు చెల్లిస్తుంటే డైరెక్టర్ ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని ప్రభుత్వజీ.ఓలను అనుసరించి వేతనం చెల్లించాలిని కోరారు. త్రిబులఐటీలో 700మంది కార్మికులు పనిచేస్తుంటే ఏఒక్కరికి కనీసవేతనం చెల్లించకుండా కాంటాక్టర్లు వ్యవహరిస్తుంటే డైరెక్టర్ చోద్యం చూడడాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకించింది.వెంటనే ట్రిబుల్ ఐటీ కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసి కనీస వేతనాలను ఇప్పించాలని డైరెక్టర్‌కి విన్నవించడం జరిగింది.లేని యెడల కాంట్రాక్టర్లతో డైరెక్టర్ కుమ్మకు అయ్యారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బాసర ట్రిబుల్ ఐటీ హౌస్ కీపింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పీరాజి, కార్యదర్శి సయులు,ఉపాధ్యక్షులు దయానంద్,రాజు, శారదా, మునిరా, దేవిబాయ్, సరదా రుకుమాబయ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## వీడియో జర్నలిస్టు నరేష్‌కు ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/కరీంనగర్ :** గత ఇరవై రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌కు గురై కదలలేని స్థితిలో ఉన్న మైత్రి ఛానల్ వీడియో జర్నలిస్టు నరేష్‌ను టిఎస్జీవోల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావులు గురువారం స్థానిక ఎం.ఎన్.రెడ్డి ఫిజియోథెరపిస్ట్ ఆసుపత్రిలో పరామర్శించారు. గతంలో జూన్ 2వ తేదీన ప్రమాదం జరిగిన రోజు టీఎన్జీవోల సంఘం ద్వారా రూ.10వేల నగదును అందజేసారు. అదే విధంగా టిఎన్జీవోల విజ్ఞప్తి మేరకు నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం, డ్రైవర్ల సంఘం, ఉద్యోగులందరి నుంచి సేకరించిన మరో రూ.14,500 నగదును టీఎన్జీవోల సంఘం తరపున ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆయన త్వరగా కోలుకుని తిరిగి విధులు నిర్వహించే విధంగా చూడాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు. నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామస్వామి, కార్యదర్శి నరసింహారెడ్డి, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటయ్య, వారి కార్యవర్గానికి టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. పరామర్శించిన వారిలో టిఎన్జీవోలు సర్దార్ హర్మీందర్‌సింగ్, మారుపాక రాజేష్ భరద్వాజ్, కోట రామస్వామి, నరసింహారెడ్డి, అరసవెల్లి రాజేశ్వర్‌రావు, శంకర్ తదితరులున్నారు.

## డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో పోషకాహార కూరగాయల సాగు



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ మండలంలోని ఎల్లారెడ్డిపేట్ గ్రామంలోని కుటుంబాలకు పోషకాహార 14 రకాల కూరగాయల విత్తనాలను డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో ఎలా పెట్టించడం పండించడం పై అవగాహన.ఈ సందర్భంగా డ్రీమ్ సొసైటీ కో ఆర్డినేటర్ చిన్నయ్య మాట్లాడుతూ రసాయన కూరగాయలు తినడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని,పోషకాహార కూరగాయలు తిన్నట్లయితే ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని శరీరానికి కావలసిన అన్ని పోషక పదార్థిలు అందుతాయని,పోషకాహార ఉత్పత్తి,వినియోగంలో వైవిధ్యం అవసరంపై అవగాహన పెంచుతున్నామని,న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్ యొక్క వివిధ నమూనాలను ప్రోత్సహిస్తున్నామని,అధిక పోషక విలువలు గల పంటల సాగు గురించి అవగాహన కల్పిస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రీమ్ సొసైటీ కో ఆర్డినేటర్ చిన్నయ్య,క్లైమేట్ చాంపియన్ కమలాకర్,గ్రామ అభివృద్ధి ఫోరమ్ సభ్యులు,ఐకేపీ వి.ఓ.ఏ లక్ష్మి పాల్గొన్నారు.



## దివ్యాంగులకు బస్ పాస్ మేళా

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :** ఆర్‌టిసి ఆధ్వర్యంలో రాయితీపై దివ్యాంగులకు బస్ పాస్‌లు అందించుటకు జూలై 5వ తేదీన మేళ నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ ఆల్‌బర్ట్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎపిండిఒ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలోని దివ్యాంగులకు జూలై 5వ తేదీన రాయితీ బస్ పాస్‌లకు అందించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, బస్ పాస్‌ల పంపిణీ కార్యక్రమం మండలంలోని ఎల్కపల్లిలో గల రైతు వేదికలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేళకు సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, రెండు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు తమ వెంట తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ గంగాసింగ్, ఆర్‌టిసి సిబ్బంది దుర్గం తులసిరామ్, జూండే పేంటు, వికలాంగుల సంఘాల జిల్లా అధ్యక్షులు ఇప్ప రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు తరగతుల గదుల నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో అదనపు తరగతి గ దుల నిర్మాణానికి గురు వా రం సిర్పూర్ ఎంఎల్‌ఎ డా. పాల్వాయి హరీష్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారం భమైన తరుణంలో విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల్లో అదనపు తరగతుల గదుల నిర్మాణం చేపడుతున్నామని, విద్యాసంవత్సరం ప్రారంభమైన తరుణంలో విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జున్గారి మధుకర్, చప్పిడి సత్యనారాయణ, ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు మండలం పరిషత్ సర్వసభ్యసమావేశం

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** జిల్లా కేంద్రంలోని మం డల ప్రజా పరిషత్ కార్యా లయ సమావేశం మంది రంలో ఈనెల 28న ఆసిఫాబాద్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమా వేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారం భమయ్యు ఈ సమావేశానికి గౌరవ సభ్యులు, మండల అధికారులు తమ నివేదికలతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

## నిందలు మోపడం సరికాదు..



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** సనాతన ధర్మ పరిరక్షకుడు పైన నిందలు మోపడం సరికాదని శివాజీ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాజు అన్నారు.రాజశ్యామల పీఠం,నిర్మల్ స్వామిజి పై కొందరు సోషల్ మీడియా ద్వారా డేరాబాబా అని,అశాంతిక కార్యకలా పాలకు పాల్పడుతున్నారని ప్రచారం చేసిన వారిపై గురువారం పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణం రాజు,కౌన్సిలర్ రజేందర్,హిందూ ఉత్సవ కార్యకర్తలున్నారు.